# రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరిక
- మంత్రి చామకూర మల్లారెడ్డి



మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

మేడ్చల్, నవంబరు 6 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం డబిల్‌పూర్‌కు చెందిన డీసీసీబీ మాజీ డైరెక్టర్ నీరుడి భాసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపాల్, బ్యాగరి రాజు, కుమ్మరి శంకరయ్య, హిమామ్, అంబదాసు సోమవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా భారీ స్పందన వస్తున్నదన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు గౌస్, మేడ్చల్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు విజయానంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, డబిల్‌పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు భాగ్యారెడ్డి, తలారి అశోక్, శ్రీరాంరెడ్డి, ఉప్పరి శ్రీనివాస్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సనత్‌నగర్ బీజేపీ నాయకులు

# బీఆర్ఎస్‌లో చేరిన విపక్ష నేతలు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 6: సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని, అందరి మద్దతుతో ఈసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పద్మారావునగర్‌కు చెందిన సనత్‌నగర్ బీజేపీ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కె.శ్రీధర్, వై.నర్సింగ్‌రావు, తమ 20 మంది అనుచరులు, హమాలీ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బసవరాజ్ (రాజు), తన 20 మంది అనుచరులు, హమాలీ బస్తీకి చెందిన టీటీడీపీ సీనియర్ నాయకులు కె.శ్యామ్, రాందాస్, ఎల్లయ్య, రాజు, 10 మంది అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి శ్రీనివాస్ యాదవ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు భాస్కర్, రమేశ్, మరో 10 మంది స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి తలసాని పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం, సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయిలో అందిస్తున్న ఉచిత విద్య, పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, అందుకే తాము సనత్‌నగర్‌లో శ్రీనివాస్ యాదవ్ విజయం కోసం పని చేస్తామన్నారు. రాంగోపాల్‌పేట డివిజన్‌లోని దోబీఘాట్‌కు చెందిన అభిషేక్, ప్రదీప్, తేజ, యోగేశ్, వారి స్నేహితులు 15 మందికి మంత్రి తలసాని తన నివాసంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలతో విప్ గాంధీ

# సకల జనులు బీఆర్ఎస్ వైపే

### విప్ ఆరెకపూడి గాంధీ

మియాపూర్, నవంబర్ 6 : ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, బీఆర్ఎస్ సర్కారుపై సంపూర్ణ భరోసాతో ఉన్నారని విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సకల జనులు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, వారి ఆశీర్వాదంతో మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని, రాష్ట్రాన్ని పరిపాలించడం ఖాయమన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ యువజన నాయకుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలవన్నీ బురద జల్లే రాజకీయాలేనని అన్నారు. ప్రజలు వారికి ఓటు ద్వారా తగిన గుణ పాఠం చెబుతారన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తోడ్పాటుతో వేలాది కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ప్రథమ స్థానంలో నిలిపానని తెలిపారు. నియోజకవర్గం ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరే ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా చూసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



గూడూరు గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

# కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

కందుకూరు, నవంబర్ 6: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన 50 మందికి పైగా సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకుల మాటలకు అర్థం లేదని, ఈ ఎన్నికలను సవాల్‌గా స్వీకరించి.. బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. నర్ర రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. నాయకులు మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, మాజీ డైరెక్టర్, పారిజాతం, బాలరాజు, భిక్షపతి, బాబయ్య, పర్వతాలు, భీమయ్య, యూత్ నాయకులు ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ నర్సింహ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలీ, శ్రీశైలం, కటికపల్లి సర్పంచ్ బుడ్డోల్ల నరేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో పద్మారావుగౌడ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 6: తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ లాలాపేట శాంతినగర్‌లో స్థానిక మైనారిటీ నాయకులు, యువకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పద్మారావు నాయకత్వం నచ్చి సుమారు 250 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారని చెప్పారు. సికింద్రాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా మూడోసారి ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జలీల్, దినేశ్, జావీద్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్‌లో విజయం సాధిస్తాం..



పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్

అబిడ్స్, నవంబర్ 6: సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారి సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తామని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సమావేశాన్ని నిర్వహించి, ప్రసంగించారు. రాష్ట్ర చరిత్రలో ఏనాడు జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం పదేండ్లలో చేసి చూపించారన్నారు. నగరంలో వంతెనలు, రోడ్ల అభివృద్ధి, బ్రిడ్జిలు, అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించారన్నారు. నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పాటుపడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందని తెలిపారు. ప్రజల సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి, ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంద్‌సింగ్, బల్‌దీప్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, సలీం, అఖిల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్.. బీఆర్ఎస్‌లో చేరికలు

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధికి ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు నందకిశోర్ వ్యాస్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంద్‌సింగ్, బల్‌దీప్ సింగ్, దినేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.